నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

RNI NO:TELTEL/2022/81794

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 35 | శనివారం, 04 జూలై 2026 | పేజీలు - 8 | వెల : 3/-







# తెలంగాణలో.. డబుల్ ఇంజన్ సర్కార్

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటే

- ఫోన్ ట్యాపింగ్ కేసులో జాప్యం ఎందుకు ?
- అభివృద్ధికి 22 వేల కోట్లు తీసుకొచ్చా
- సింగరేణిలో బొగ్గు మాయంపై విచారణ జరిపించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**వాస్తవ తెలంగాణ** తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ మరో వారం రోజుల్లో రూ.50కోట్ల యూడీఎఫ్ నిధులతో కరీంనగర్ లో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నామని తెలిపారు. మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను ప్రారంభించబోతున్నామన్నారు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చామన్నారు. కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.



### పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి 22వేల కోట్లు

ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.. అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తామని, గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నామని పేర్కొన్నారు.

### బిగ్ బాస్ షోను తలదన్నేలా..

కాంగ్రెస్ భారత రాష్ట్రపతి నాయకుల డ్రామాలు బిగ్ బాస్ షోను తలదన్నేలా ఉన్నాయని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. వాళ్ల నాటకాలను చూసి జనం నవ్వుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే అని.. ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు ఎలిమినేషన్ చేయబోతున్నారని సంజయ్ తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో జాప్యం ఎందుకు?

ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టారని తెలిపారు. అయినా ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని బండి ప్రశ్నించారు. .గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ప్రత్యర్థులను వేధించడానికి వాళ్ల ఫోన్ నెంబర్లను కూడా ట్యాపింగ్ చేయించారు. ఈ కేసు విచారణను ఎప్పుడు పూర్తి చేస్తారు. బాద్యులను ఎప్పుడు అరెస్ట్ చేస్తారు.ఫోన్ ట్యాపింగ్ కేసు జాప్యం వెనుక కారణాలేమిటి అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ కోసం దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామని,. తెలంగాణలోనూ రూ.39 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. సింగరేణిలో బొగ్గు మాయంపై తక్షణ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ డిమాండ్ చేశారు. **వాస్తవ తెలంగాణ**

# తెలంగాణలోని నిరుద్యోగులకు తీపి కబురు..



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** తెలంగాణలోని నిరుద్యోగ యువతకు, విద్యావంతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలోని మూడు ప్రతిష్టాత్మక వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 984 అధ్యాపక, ఇతర పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. ఈ నియామక ప్రక్రియలో అత్యంత కీలకమైన మార్పునకు శ్రీకారం చుడుతూ, ఇప్పటివరకు ఉన్న ఇంటర్వ్యూ విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇకపై కేవలం రాతపరీక్షలో సాధించిన మార్కులు, అకడమిక్ మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్ఏయూ), కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ), పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం (పీవీఎన్ఆర్‌టీవీయూ)లలో ఈ నియామకాలు చేపట్టనున్నారు. వ్యవసాయ శాఖపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. నియామక ప్రక్రియలో పారదర్శకతను పెంచడం, ఎలాంటి అవినీతి, సిఫార్సులకు తావులేకుండా చూడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రూప్-1 వంటి ఉన్నతస్థాయి ఉద్యోగ నియామకాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే విధానాన్ని విశ్వవిద్యాలయాల నియామకాల్లోనూ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# బొల్లిగూడంలో ఉద్రిక్తత

**బోడుప్పల్:వాస్తవ తెలంగాణ** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని కోరుతూ గురువారం తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) చేపట్టిన భూపోరాటం హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ లోని బొల్లిగూడంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ క్రమంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పోలీసులు ముందుగానే అడ్డుకుని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కవిత అరెస్టుతో కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ముందుగా ఉప్పల్ భగాయత్‌లో సభ నిర్వహించాలనుకుంది. దీనికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో వేదికను బోడుప్పల్ సర్కిల్ లోని బొల్లిగూడానికి మార్చగా అక్కడ కూడా అడ్డంకులను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలోనే సభ ఏర్పాట్ల కోసం అక్కడ టెంట్లు వేస్తుండగా పోలీసులు భారీ బలగాలతో చేరుకుని అనుమతి లేదంటూ వాటిని తొలగించారు. దీంతో టీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగడంతో పోలీసులతో కొద్దిసేపు వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. నిరసనలో పాల్గొనడానికి వచ్చిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అడ్డుకుని పోలీసులు బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో టీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉప్పల్‌లో తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్న హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని మాత్రమే కోరామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచే కౌంట్‌డౌన్ ప్రారంభమైందన్నారు. వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.




## అప్పులు చేసి.. ఎదురు దాడా!


### ధనిక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రం చేసింది మీరే

- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు ₹8.21 లక్షల కోట్లు
- చేసిన అప్పులను తక్కువ చేసి చూపించేందుకు కేటీఆర్, హరీష్ ప్రయత్నం
- రుణ సవాళ్లపై రంగంలోకి దిగిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

5



# ప్రెస్ క్లబ్‌కు రా.. చర్చిద్దాం!



## జూపల్లి మళ్లీ సవాల్!

### అప్పులపై బహిరంగ చర్చకు సిద్ధం

- మరోసారి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన
- నేటి సాయంత్రం ప్రెస్ క్లబ్‌కు రావాలని కేటీఆర్, హరీశ్‌లకు ఆహ్వానం
- నాది తప్పు అయితే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- మీది తప్పు అయితే బీఆర్ఎస్ దుకాణం మూసి వేస్తారా
- బీఆర్ఎస్ నేతలకు బహిరంగ లేఖ రాసిన మంత్రి

5

రాష్ట్ర అప్పులపై తాను ఇంతకు ముందు చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడడం కాదు.. స్వయంగా మాజీ సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. తాను ఆత్మగౌరవం కోసం పని చేస్తానని.. తన ఉద్యోగాన్ని సైతం వదిలేసుకున్నా అన్నారు. రాజకీయాలకు వచ్చింది మీలాగా అడ్డగోలుగా మాట్లాడటం కోసం కాదని మండిపడ్డారు. మిమ్మల్ని గౌరవంగా సంబోధిస్తున్నా.. కానీ, మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. హరీష్, కేటీఆర్, కేసీఆర్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కి రావాలని కోరారు. తాను తప్పు చెప్తె రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. మీరేం చేస్తారో చెప్పి సోమాజిగూడకి రావాలని డిమాండ్ చేశారు.

**వాస్తవ తెలంగాణ**

# ..అన్నీ దొంగలెక్కలు

## ఇవిగో అప్పుల వివరాలు

- జూపల్లికి ఆర్బీఐ నివేదిక పంపిన హరీష్‌రావు
- మంత్రిగా మీరో మాట, ముఖ్యమంత్రిగా ఆయనదో మాట
- అసలు లెక్కలు చెప్పకుండా దొంగాటలేంటి
- అబద్ధాలు వల్లెవేసున్న మీరు తక్షణం రాజీనామా చేయాలి
- మంత్రి జూపల్లి లేఖకు బీఆర్ఎస్ నేత హరీష్ కౌంటర్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్ధాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎస్ఐఆర్‌పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మంత్రి జూపల్లి రాసిన లేఖకు కౌంటర్ ఇస్తూ.. "కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అప్పు రూ.1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు ₹3,45,294 కోట్లు" అని చెప్పారు. ఇవన్నీ దొంగలెక్కలు కావా అని హరీష్‌రావు మండిపడ్డారు.

5

## ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ నర్ల సురేష్





**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.**మచ్చ బొల్లారం లోని బూత్ నెంబర్ 395 లో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు తప్పనిసరిగా తమ ఎన్ని మారేషన్ ఫారాలను పూర్తి చేసి బి ఎల్ ఓ లకు అందజేయాలని లేనియెడల ఓటు కోల్పోయే అవకాశం ఉందని ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన చేస్తూ ప్రతి ఒక్క ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేస్తున్నామని సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ తెలిపారు మన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంత కృషి చేస్తున్నామన్నారుఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్ వెంకటేష్ బూత్ లెవెల్ అసిస్టెంట్ గోవర్ధన్ బూత్ లెవెల్ అసిస్టెంట్ మహేష్ రాజ్ పాల్గొన్నారు.

## సహకార స్ఫూర్తిని అలవరచుకోవాలి మెదక్ జిల్లా సహకార అధికారి (డీసీవో) పద్మ



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** సహకార సంఘాల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని మెదక్ జిల్లా సహకార అధికారి (డీసీవో) పద్మ అన్నారు. జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ వాణిజ్యశాఖ సహకారంతో శుక్రవారం నిర్వహించిన సహకార వారోత్సవాల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సహకార సంఘాలు గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల సాధికారతకు బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సహకార స్ఫూర్తిని అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని అన్నారు. సహకార వ్యవస్థ ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు.జిల్లా సహకార శాఖ సూపరింటెండెంట్ సాయిలు సహకార ఉద్యమ చరిత్ర, సంఘాల నిర్వహణపై వివరించారు. జిల్లా సహకార సంఘ చైర్మన్ హనుమంత్ రెడ్డి గ్రామీణ విద్యార్థులు సహకార సంఘాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వాణిజ్యశాఖాధిపతి డా. బి. శరత్ రెడ్డి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు డీసీవో పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు బి. శ్రీనివాస్, పి. హరిత, ఎం.డి. రఫీక్, డా. పి. నాగేందర్ రావు, టీఎస్‌కేసీ మెంటర్ అంజయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టిఫిన్, భోజనం నిర్ణయం వెనక్కి తీసుకోవాలి:పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్ :-** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్‌లో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ముందుగా మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీలకు గౌరవ వేతనం పెంచడంతో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. మార్కెట్‌లో గుడ్డు ధర పెరిగినా ప్రభుత్వం తగిన మొత్తాన్ని చెల్లించడం లేదని, ఒక్కో విద్యార్థిపై భోజన వ్యయాన్ని పెంచితేనే నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యమవుతుందని అన్నారు.ఉపాధ్యాయులకు టిఫిన్, భోజనం అందించే నిర్ణయం సమాజంలో వారి గౌరవాన్ని తగ్గించేలా ఉందని, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి పేద విద్యార్థుల సంక్షేమానికే వినియోగించాలని కోరారు.ఈసమావేశంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా, మండల నాయకులు రాజేందర్ రెడ్డి, త్యార్ల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వేను గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి:-** భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్టు డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో కలిసి భూ రీసర్వే, భూభారతి, సాదాబైనామా, రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో రీసర్వేకు ఎంపికైన 24 గ్రామాల్లో ఇప్పటికే ఏడు గ్రామాల్లో సర్వే పూర్తైందని, 18 గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా రీసర్వే అమలులో మెరుగైన పురోగతి సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు చిత్తశుద్ధితో పనిచేసి భూ పరిపాలన నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్ధిదారులకు న్యాయం జరిగేలా రీసర్వే చేపట్టాలని స్పష్టం చేశారు. సర్వే నిర్వహణకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు లైసెన్స్ సర్వేయర్లకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఎల్‌పీఎం) నంబర్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించి, మ్యుటేషన్ సేవలను జాప్యం లేకుండా అందించాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, గ్రామసభలను నిర్ణీత గడువులోనే నిర్వహించాలని, వాటి తేదీలను వాయిదా వేయవద్దని స్పష్టం చేశారు. లైసెన్స్ సర్వేయర్లకు గౌరవ వేతనాలు వారానికోసారి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సాదాబైనామా, భూభారతి పెండింగ్ దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షించి, కట్‌ఆఫ్ తేదీ నిర్ణయించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్టు



డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ..డిజిటల్ సాంకేతికతతో రీసర్వేను అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈసమావేశంలో రెవెన్యూ అధికారులు, లైసెన్స్ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుషాయిగూడ అభివృద్ధి పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధి, నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలనా.**

**కుషాయిగూడ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించినా మాజీ కార్పొరేటర్ లిబొంతు శ్రీదేవి యాదవ్.**





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మార్కెట్ అభివృద్ధి కుషాయిగూడ మార్కెట్‌కు పైకప్పు ఏర్పాటు మరియు పెయింటింగ్ పనుల కొరకు రూ. 52 లక్షలతో పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నూతన వాటర్ ట్యాంక్: కుషాయిగూడ గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఈరోజు స్థలాన్ని పరిశీలించారు. ఈ ట్యాంకుకు రెండు కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నారు.

1. ఒకటి భారీ విగ్రహ ఆంజనేయస్వామి గుడి అవసరాలకు
2. రెండవది కుషాయిగూడ గ్రామ ప్రజల అవసరాలకు

గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడబోమని బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు పోచయ్య గౌడ్, డైరెక్టర్ నాగిళ్ళ బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,రఘు గౌడ్,క్రాంతి, యాదగిరి, మైలారం బాల్ నరసింహ,రాములు,భాను నేత మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి కళాశాల ప్రిన్సిపాల్,ప్రొఫెసర్ కె. హుస్సేన్




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్, ఎకో క్లబ్ చైర్మన్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఎకో క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని, మైక్రోప్లాస్టిక్ కణాలు ఆహారం, తాగునీటి ద్వారా మానవ శరీరంలోకి చేరి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ సంచుల్లో ఆహార వ్యర్థాలను పారవేయడం వల్ల పశువులు, ఇతర జంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. తిరుమల్ రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. నాగేంద్రరావు మాట్లాడుతూ.. జీవవైవిధ్య పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం అత్యవసరమన్నారు. ఎకో క్లబ్ కోఆర్డినేటర్ మురళి వర్ధిల్లి విద్యార్థులు ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లకు బదులుగా స్టీల్ లేదా రాగి బాటిళ్లను వినియోగించాలని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల స్థానంలో గుడ్డ సంచులు ఉపయోగించాలని సూచించారు. కళాశాలను పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జై విశ్వనాథం, డాక్టర్ ఎ. వేణు గోపాలరావు, డాక్టర్ బి. రాజు, జువాలజీ అధ్యాపకుడు వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారం పరిధిలో డివిజన్ 5 లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం - కాంగ్రెస్ లోని అంతర్గత కుమ్ములాటలు

## నేటికి మన్ననా పొందిన బి అర్ ఎస్ పార్టీ పథకాలే మా గెలుపుకు నాంది.. సాయినాథ్ గౌడ్



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటే మా బి అర్ ఎస్ పార్టీని గెలిపిస్తుందని నాగారం డివిజన్ బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన కార్యకర్తలను ఎల్లప్పుడూ మోసం చేస్తూనే ఉంటుంది. గతం మా పార్టీ పథకాలు దేశం లో మొదటి స్థానంలో ఉంటాయని, నేటికి ప్రజల్లో బి అర్ ఎస్ పార్టీ బలంగా నాటుకుపోయింది అని సాయినాథ్ గౌడ్ తెలిపారు. నాగారం డివిజన్ 5 లో కాంగ్రెస్ పార్టీ నుంచి బి అర్ ఎస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని మాజీ వార్డ్ మెంబర్ చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ తెలిపారు.

# వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

## హాజరైన ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి



**చౌటు కూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూలై 03** చౌటకూర్ మండల పరి ధిలోని తాడు దాన్ పల్లి గ్రామంలో ఎస్సీ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహ పున ..ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం చేప ట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ట్రేడ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్ ముఖ్య అతిథులు గా శుక్రవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ భగవంతుని పూజించడం వల్ల క్రమశిక్షణతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు అనంతరం చండీ హోమం నిర్వహించి గ్రామ



ప్రజల శాంతి సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు జరిపారు మహిళలు పెద్ద ఎత్తున బోనాలను తల్లికి సమర్పించి సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడిపంటలు మంచిగా పండి అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరు కున్నారు కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ చంద్రకళ చంద్రయ్య ని సార్ పాషా సాజిత్ హైమద్ పాషా రసూల్ ముస్తఫా అనంత్ యాదవ్ రమేష్ పెంటయ్య సుదర్శన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు చిత్ర గడ్డ ని పరిశీలించారు



**వాస్తవతెలంగాణా కంటోన్మెంట్ డైలీ న్యూస్** రోజు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ సర్వే నెంబర్ వన్ చిత్రగడ్డ బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు లీడర్ రాజేందర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు కూకట్పల్లి ఇన్చార్జి మాధవరం కాంతారావు గారు రావడం జరిగింది. సర్వే నెంబర్ వన్ ఛత్రిగడ్డ కు వెళ్లి సందర్శించడం జరిగింది గత 15 సంవత్సరాలుగా ఇక్కడున్న పాలకులు ప్రభుత్వ స్థలాలు చెరువులు కుంటలు మొత్తం కబ్జా చేస్తూ ఒక అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకొని పేద ప్రజలను మోసం చేస్తూ వారి శ్రమను వారి కష్టార్జితాన్ని దోచుకొని వందల కోట్లు సంపాదించుకొని నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారు. గత 15 సంవత్సరాలలో కూకట్పల్లిలో ఉన్న తొమ్మిది చెరువులు కుంటలు సర్వేనెంబర్ లో వన్ లో ఉన్న 28 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది స్థానిక ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ఈ స్థలాన్ని పేద ప్రజలకు అమ్మి రికార్డితే డొక్కాడని నిరుపేద ప్రజలను మోసం చేసి వందల కోట్లు దండుకొని వారి ఆవేదనకు వారి ఆక్రోసానికి కారణం అవుతున్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి పేద ప్రజలను వంచించి ఏ విధంగా రాజ్యమేలు ఏందో ఇప్పుడున్న ప్రభుత్వం కూడా పేద ప్రజలను వంటిస్తుంది నిజంగా హైడ్రాక్ గాని ఈ ప్రభుత్వానికి గాని చిత్తశుద్ధి ఉంటే ఈ భూ బకాసులను వారి దళారులను ప్రాసిక్యూట్ చేసి వారి ఆస్తులు జప్తి చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలి పేదలు కట్టుకున్న ఇళ్లను ఇబ్బంది పెట్టకుండా ఎవరైతే ఖాళీ స్థలాలు లక్షలు పోసి ఉన్నారు వారికి అమ్మిన దళారులను స్థానిక నాయకులను స్థానిక కార్పొరేటర్ ను స్థానిక ఎమ్మెల్యేను ఇందులో ప్రమేయం ఉన్నా స్థానిక కాంగ్రెస్ నాయకులను ప్రాసిక్యూట్ చేసి వారిని జైలుకు పంపాలి పేదలకు వారి డబ్బును తిరిగి ఇప్పించాలి ఇక్కడ మోసపోయిన ప్రజలకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అండగా ఉ ంటుంది జూ ఇక్కడి దళారులు స్థానిక కార్పొరేటర్ అనుచరులు ప్రజలనుభయభ్రాంతులకు గురి చేస్తున్నారు మా పేర్లు చెబితే చంపేస్తానని బెదిరిస్తున్నారు నిజంగా ఈ ప్రభుత్వానికి ఈ హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే వీరిని మీ దొంగల ముఠాను తప్పక శిక్షించాలి అని మాధవరంకాంతారావు గారు డిమాండ్ చేయడం జరిగింది.

# అర్ టి ఈ పై అక్కల శివసేన నాయకులు సురేష్ అలుపెరగని పోరాటం..

**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం ఘాట్కేసర్ సర్కిల్ సామాజిక కార్యకర్త అక్కల సురేష్ కుమార్, "లెట్నుథిస్ఫౌండేషన్" వ్యవస్థాపకుడు "నౌయుర్" వ్యవస్థాపకుడు తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఎస్. ఉమేష్ కుమార్ సంయుక్తంగా దమ్మాయిగూడ, బాలరెడ్డి నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్పై జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ), మేడ్చల్--మల్కాజిగిరి వారికి సమగ్ర ఫిర్యాదు సమర్పించారు.

ఫిర్యాదులో తెలంగాణలో అమలులో ఉన్న విద్యా నిబంధనలు, విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ, 2009) మరియు పాఠశాలల గుర్తింపు ప్రమాణాలకు సంబంధించిన క్రింది అంశాలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**1. "ఇంటర్నేషనల్" అనే పదం వినియోగం**

సంబంధిత ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు లేదా అర్హతలు లేకుండానే "ఇంటర్నేషనల్" అనే పదాన్ని పాఠశాల పేరులో ఉపయోగిస్తున్నారా అనే అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించి, చట్టబద్ధతను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

**1. విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ, 2009) అమలు**

ఆర్ టి ఈ చట్టం మరియు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాల్సిన నిబంధనలు, ముఖ్యంగా అర్హులైన విద్యార్థులకు కల్పించాల్సిన హక్కులు, సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే అంశంపై విచారణ






జరపాలి.

**1. ఆరోగ్యం మరియు పారిశుద్ధ్య ప్రమాణాలు**

పాఠశాలలో పరిశుభ్రమైన తాగునీరు, బాలురు--బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, ఆరోగ్య మరియు పారిశుద్ధ్య ప్రమాణాలు, ప్రథమ చికిత్స సౌకర్యాలు తదితర తప్పనిసరి వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలి. ఈ ధృవపత్రాలు పాఠశాల గుర్తింపు ప్రక్రియలో కీలకమైనవి.

**1. అగ్నిమాపక భద్రత**

పాఠశాలకు చెల్లుబాటు అయ్యే అగ్నిమాపక భద్రత సర్టిఫికెట్, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, అగ్నిమాపక పరికరాలు మరియు ఇతర భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయా లేదా అనే అంశంపై సమగ్ర తనిఖీ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పై అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

చేసినప్పటికీ, ఇప్పటి వరకు తగిన విచారణ లేదా సమర్థవంతమైన చర్యలు చేపట్టలేదని మేము భావిస్తున్నాము. ఈ నేపథ్యంలో విద్యార్థుల విద్యా హక్కులు, భద్రత మరియు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ వ్యవహారాన్ని లిజాతీయ మానవ హక్కుల కమిషన్ లితో పాటు ఇతర సంబంధిత చట్టబద్ధ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నాము. విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య మరియు చట్టబద్ధమైన విద్యా వ్యవస్థను పరిరక్షించడం ప్రతి సంబంధిత శాఖ యొక్క రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని ఈ సందర్భంగా శివసేన మేడ్చల్ అధ్యక్షులు అక్కల సురేష్ గుర్తుచేస్తున్నాము తెలిపారు.

# హైదరాబాద్‌లో జోయాలుక్కాస్ కొత్త అధ్యాయానికి శ్రీకారం

- సినీనటి మాళవిక శర్మ చేతుల మీదుగా సుచిత్రలో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్ షో' ప్రారంభం
- జూలై 3 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు.. ఆకట్టుకుంటున్న అత్యాధునిక డైమండ్ కలెక్షన్లు






**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ హైదరాబాద్‌లోని సుచిత్ర బ్రాంచ్‌లో నిర్వహిస్తున్న 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్ షో'ను ప్రముఖ సినీనటి మాళవిక శర్మ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో వినియోగదారులు, ఆభరణాల ప్రియులు పాల్గొని ప్రదర్శనను తిలకించారు. జూలై 3 నుంచి జూలై 19 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక డైమండ్ జ్యువెల్ షోలో దేశ, విదేశాల నుంచి ఎంపిక చేసిన అత్యాధునిక డైమండ్ ఆభరణాలను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లా డుతూ, నాణ్యత, విశ్వసనీయతకు జోయాలుక్కాస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వినూత్న డిజైన్లతో కూడిన డైమండ్ ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ జ్యువెల్ షోలో ప్రత్యేక కలెక్షన్లతో పాటు ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రద ర్శనలో డైమండ్ నెక్లెస్‌లు, రింగులు, చెవిపోగులు, బ్రేస్‌లెట్లు తదితర ఆధునిక డిజైన్ల ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ అరుదైన అవ కాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసు కోవాలని జోయాలుక్కాస్ ప్రతినిధులు కోరారు.

# సదాశివపేటలో కిండర్‌బాట్స్ ఏ ఐ రోబోటిక్స్ ప్రీ స్కూల్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతదేశపు తొలి ఏఐ రోబోటిక్స్ ప్రీ స్కూల్ కిండర్‌బాట్స్ తన కొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక బాల్య విద్యను పట్టణంలోని చిన్నారులకు అందించడమే లక్ష్యంగా ఈ ప్రీ స్కూల్ ప్రారంభమైనదని, 2 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించిన ఈ ప్రీ స్కూల్‌లో ఏ ఐ రోబోటిక్స్ లెర్నింగ్ సిస్టం ఎడ్యుకేషన్, ఆటల ద్వారా అభ్యాస+ Play-Based Learning,ఎయిర్ కండీషన్డ్ క్లాస్‌రూమ్స్, ఆకర్షణీయమైన థీమాటిక్ క్లాస్‌రూమ్ డిజైన్స్ వంటి సదుపాయాలతో సురక్షితమైన, ఆనందకరమైన వాతావరణంలో విద్య అందించబడుతుందని, చిన్నారుల్లో సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్యల పరిష్కార సామర్థ్యాలను చిన్న వయస్సు నుండే పెంపొందించే విధంగా ప్రత్యేకమైన కరికులమ్ రూపొందించబడన్నారు.

ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్య No Stress Education అందించడమే కిండర్‌బాట్స్ లక్ష్యమని, ఆనందకరమైన అభ్యాసాన్ని ఆధునిక టెక్నాలజీతో కలిపి పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్‌కేజీ మరియు యూకేజీ తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అడ్మిషన్స్ వివరాలకు మ్యానేజింగ్ డైరెక్టర్ జీర్లపల్లి సందీప్ ఠ స్వాతిలను సంప్రదించాలని పులిమామిడి రాజు అన్నారు. ఇంత చక్కటి స్కూల్ ని ఏర్పాటు చేసినందుకు వారిని పులిమామిడి రాజు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జీర్లపల్లి సందీప్ స్వాతి, మన్నె మనోహర్ మద్దికుంట సర్పంచ్ దేవి సింగ్ తాలెల్మా రాము నరేష్ మొదలగు వారుఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు..

## నార్కోటిక్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు

**అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి హవెలిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ.**







**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, అక్రమ రవాణా నివారణకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు హవేళీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్ధన గ్రామంలో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్ డాగ్ 'జూబి' సహాయంతో హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వ, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హవేళీఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ సూచించారు.

గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం, నిల్వ, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా మత్తు పదార్థాల విక్ర్యయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-- 112కు సమాచారం అందించాలని కోరారు.

మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈతనిఖీల్లో హవేళీఘనపూర్ పోలీస్ సిబ్బందితో పాటు నార్కోటిక్ డాగ్ హ్యాండ్లర్ శ్రావణ్ పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** పాపన్నపేట మండలంలోని బీఆర్ఎస్ నాయకుల కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి. తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజప్ప కుమారుడి వివాహం కొత్తపల్లిలోని అనంత పద్మనాభస్వామి ఫంక్షన్ హాల్‌లో, మిన్‌పూర్ గ్రామ అధ్యక్షుడు గంగా.రాములు సోదరుడి వివాహం ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తిరుపతిరెడ్డి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల చైర్మన్ బాలగౌడ్, మాజీ సర్పంచులు లింగారెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వడ్ల కుబేరుడు, నర్సింలు, కల్వకుంట సర్పంచ్ కొండల్ రెడ్డి,నాయకులు గంజి నవీన్, చంద్రమోహన్ గౌడ్, ప్రభు గౌడ్, తలారి సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టు కాలువకు పునర్జీవనం.. రైతులకు ఊరట

- ఎలక చెరువుకు నీటి ప్రవాహం పునరుద్ధరణకు చర్యలు
- సొంత నిధులతో పనులు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సాగునీటి వనరుల పరిరక్షణతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ కట్టు కాలువ పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. దెబ్బతిన్న కాలువ కారణంగా చెరువుల మధ్య నీటి ప్రవాహం నిలిచిపోవడంతో సాగుపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేయగా, వారి వినతిని పరిగణనలోకి తీసుకున్న చైర్మన్ తన సొంత నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు. గుమ్మడిదల పోతనకుంట చెరువు నుంచి ఎలక చెరువులోకి పొలాల మధ్యగా వెళ్లే కట్టు కాలువ పూర్తిగా దెబ్బతినడంతో రెండు చెరువుల మధ్య నీటి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయకట్టు భూములకు సాగునీరు అందడం కష్టంగా మారిందని రైతులు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల వినతిపై వెంటనే స్పందించిన చైర్మన్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత ఖర్చులతో యంత్రాల సహాయంతో కాలువను పునరుద్ధరించే పనులు చేపట్టారు. కాలువ గట్లు బలపడేలా, నీటి ప్రవాహానికి ఎలా ంటి ఆటంకం లేకుండా పకడ్బందీ చర్యలు తీసు కుంటున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. వ్యవసాయానికి చెరువులు, కట్టు కాలువలు జీవనాధారం అని, వాటి పరిర క్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరి ంచాలని కోరారు. నీటి వనరులను కాపాడితేనే భవిష్యత్ తరా లకు సాగు నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందు ంటామని, గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరుల అభివృద్ధికి దశలవారీగా మరిన్ని పనులు చేపడతా మని ఆయన స్పష్టం చేశారు. కట్టు కాలువ పునరు ద్ధరణ పనులు ప్రారంభంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయితే ఎలక చెరువుకు నీటి ప్రవాహం పునరుద్ధరి ంచబడటంతో పాటు ఆయకట్టు భూములకు సాగునీటి సరఫరా మెరుగుపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మెదక్‌లో భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** పెద్దరెడ్డిపేటలోని 90 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ) నుంచి రాయపహాడ్ 1200 కేఎల్ ఓహెచ్‌బీఆర్‌కు వెళ్లే 1100 మిల్లీమీటర్ల డీఐ ట్రంక్ మెయిన్ పైప్‌లైన్‌కు లీకేజీ మరమ్మతు పనులు జరుగుతున్నందున శనివారం మెదక్ పట్టణంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నవీన్ తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

## – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ యువనేత పాదాల జహంగీర్ ఏర్పాటు చేసిన కామధేనువు పాల కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. పట్టుదలతో కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తులు, పాల వ్యాపారానికి మంచి ఆదరణ ఉందని, ఇలాంటి వ్యాపారాలను యువత ప్రోత్సహించాలని అన్నారు. ఈ కేంద్రం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సిజిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో ఘనంగా 2000 సంవత్సరం పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ, జూలై 3 :** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎం పిఆర్ఆర్ గార్డెన్‌లో 2000 సంవత్సరం పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. విద్యార్థి దశలో జరిగిన అనుభవాలు, పాఠశాల రోజుల జ్ఞాపకాలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను పరస్పరం పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. సిల్వర్ జూబ్లీ వేడుక జీవితంలో ఒక అపురూప ఘట్టమని, ఇలాంటి సమ్మేళనాలు పాత స్నేహాలను మరింత బలోపేతం చేయడంతో పాటు గురువుల పట్ల గౌరవాన్ని చాటిచెబుతాయని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు జ్ఞాపికలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అందరూ కలిసి స్మారక ఫొటోలు దిగుతూ ఈ సిల్వర్ జూబ్లీ వేడుకను చిరస్మరణీయంగా మార్చుకున్నారు. ఎందరో పూర్వ విద్యార్థులకు ఒక ఆదర్శ ప్రాయంగా నిలిచారు.



# ప్రెస్ క్లబ్‌కు రా.. చర్చిద్దాం!

## జూపల్లి మళ్లీ సవాల్!

- అప్పులపై బహిరంగ చర్చకు సిద్ధం
- మరోసారి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన
- నేటి సాయంత్రం ప్రెస్ క్లబ్‌కు రావాలని కేటీఆర్, హరీశ్‌లకు ఆహ్వానం
- నాది తప్పు అయితే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- మీది తప్పు అయితే బీఆర్ఎస్ దుకాణం మూసి వేస్తారా
- బీఆర్ఎస్ నేతలకు బహిరంగ లేఖ రాసిన మంత్రి

రాష్ట్ర అప్పులపై తాను ఇంతకు ముందు చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు మాట్లాడడం కాదు.. స్వయంగా మాజీ సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. తాను ఆత్మగౌరవం కోసం పని చేస్తానని.. తన ఉద్యోగాన్ని సైతం వదిలేసుకున్నానన్నారు. రాజకీయాలకు వచ్చింది మీలాగా అడ్డగోలుగా మాట్లాడటం కోసం కాదని మండిపడ్డారు. మిమ్మల్ని గౌరవంగా సంబోధిస్తున్నా.. కానీ మీరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. హరీశ్, కేటీఆర్, కేసీఆర్‌లు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కి రావాలని కోరారు. తాను తప్పు చెప్తె రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. మీరేం చేస్తారో చెప్పి సోమాజిగూడకి రావాలని డిమాండ్ చేశారు. పౌరుషం ఎవరికి ఉన్నదో తెలుస్తుందని.. పాలమూరు పౌరుషమా..? కల్వకుంట్ల పౌరుషమా అనేది తెలుస్తుంది కదా..? అని మంత్రి ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన బీఆర్ఎస్ నేతలకు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు.

- హైదరాబాద్, ఆంధ్రప్రభ

### ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్

బావ బామ్మర్దులు తాను పారిపోయిన అని అంటున్నారని.. సిగ్గు శరం అని మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి చెప్పారు. “నేను నా మాటకు కట్టుబడి ఉన్నా. ఇప్పుడు కూడా పౌరుషం ఉన్నట్టు మాట్లాడి..అసలు విషయం దాట వేస్తున్నారు. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అన్నట్టు ఉంది కేటీఆర్, హరీశ్ తీరు. అసెంబ్లీలో కేటీఆర్, మేం చేసిన అప్పులు రూ. 3 .17లక్షలు అన్నారు. అదే కేటీఆర్ ఇంకోసారి రూ.3.85 లక్షల అప్పు అన్నారు. హరీశ్ మాట్లాడుతూ రూ. 4 లక్షల 26 వేల కోట్లు అని ఒకసారి, రూ. 4 లక్షల 17 వేల కోట్లు అప్పు అని ఇంకోసారి చెప్పారు. మీరు చెప్పింది రుజువు చేయండి. నేను చెప్పిన లెక్క తప్పు అయితే.. నేను రాజీనామా చేస్తా. మీరు చెప్పింది అబద్ధం అయితే జవాబు రాత పూర్వకంగా చెప్పండి. మీరు చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నారా? నేను చెప్పిన రూ. 8 లక్షల 21 వేల కోట్లుకి కట్టుబడి ఉన్నా. కార్పొరేషన్‌లకు అప్పు తెచ్చింది ఎవరు? మీరు అప్పు తేకుంటే ప్రభుత్వం ఖజానా నుంచి ఎందుకు అప్పులు కట్టారు. కేసీఆర్ ఎలాగో అసెంబ్లీకి రావడం లేదు. పోనీ కేసీఆర్‌ను ఇవాళ మీడియా సమావేశం పెట్టి వివరణ ఇవ్వమనండి. నేను ఇవాళ కూడా సోమాజిగూడకి రావడానికి సిద్ధం. అని సమాధానం చెప్పాలి. మీరు రుజువు చేయలేకపోతే ఏం చేస్తారో కూడా చెప్పాలి. పార్టీని రద్దు చేసుకుంటాం అని చెప్పండి. సిగ్గుందా శరం ఉందా అంటున్నారు మిస్టర్ కేటీఆర్. పౌరుషం ఉంది కాబట్టే.. ఆ నాడు రాజీనామా చేశా. ఆనాడు రాజీనామా చేశాకే పాలమూరులో బీఆర్ఎస్‌కి ఏడు సీట్లు వచ్చాయి. నా చరిత్ర తెలుసుకోండి. సిగ్గు తప్పిన మాటలు మీరు మాట్లాడుతున్నారు.” అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ అంశంపై రాసిన ఓ బహిరంగ లేఖను కేటీఆర్‌కి వాట్సాప్ చేశారు.



# అప్పులు చేసి.. ఎదురు దాడా!

- ధనిక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రం చేసింది మీరే
- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు ₹8.21 లక్షల కోట్లు
- చేసిన అప్పులను తక్కువ చేసి చూపించేందుకు కేటీఆర్, హరీష్ ప్రయత్నం
- ఈ అప్పులపై మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలి
- రుణ సవాళ్లపై రంగంలోకి దిగిన డిప్యూటీ సీఎం భట్టి
- బీఆర్ఎస్ సవాళ్లకు స్ట్రాంగ్ కౌంటర్



చేసిన అప్పులను తక్కువ చేసి చూపించేందుకు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేశానని మరిచిపోయి మరీ హరీష్‌రావు మాట్లాడుతున్నారని, అనేక విషయాలపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బీఆర్ఎస్ నేతలు చెప్పే అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, నిశ్శబ్దంగా ఉంటే వ్యవస్థలకు నష్టం చేసిన వాళ్లం అవుతామని భట్టి పేర్కొన్నారు. రుణాలపై కేటీఆర్, హరీష్‌రావు చేసిన ఆరోపణలపై స్పందించిన భట్టి విక్రమార్క.. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు ₹8.21 లక్షల కోట్లు అని.. ఈ అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలున్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు.

### అప్పులు తక్కువ చేసి చూపుతున్నారు

అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీష్ ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బొగ్గు మాయంపై విజిలెన్స్ విచారణ..

సింగరేణి సంసను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. "బీఆర్ఎస్ నేతలు సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ మళ్లీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. పదేళ్ల కాలంలో సింగరేణిలో కనీసం ఒక్క కొత్త బ్లాక్‌నైనా అందుబాటులోకి తెచ్చారా? ఇన్నాళ్లూ కొత్త బ్లాక్లు రాకుండా అడ్డుకున్నదే బీఆర్ఎస్ నేతలు" అని దుయ్యబట్టారు. సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లే అవకాశం లేదని చెప్తూనే.. గతంలో జరిగిన బొగ్గు మాయం ఆరోపణలపై తాము సీరియస్‌గా ఉన్నామని స్పష్టం చేశారు. దీనిపై ఇప్పటికే సింగరేణి విజిలెన్స్ డైరెక్టర్‌కు పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. కొత్త కోల్ బ్లాక్లను సాధించుకునేందుకు ప్రస్తుతం తాము కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, సింగరేణిని కాపాడుకుంటూనే కార్మికుల ప్రయోజనాలను రక్షిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.



### వడ్డీల భారమే ₹2 లక్షల కోట్లు..

గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రస్తుత ప్రభుత్వంపై పడుతున్న భారాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. బీఆర్ఎస్ తెచ్చిన అప్పులకు గానూ.. గడిచిన రెండున్నరేళ్లలోనే తాము అసలు, వడ్డీలు కలిపి ₹2,08,061 కోట్లు చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. ఇంతటి భారీ అప్పులు కడుతూ కూడా, ప్రజా ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయకుండా సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను ప్రస్తుతం తాము రీస్ట్రక్చరింగ్ చేయిస్తున్నామని.. దీనివల్ల ఏడాదికి కట్టాల్సిన వడ్డీ భారాన్ని ₹34 వేల కోట్ల నుంచి ₹11 వేల కోట్లకు తగ్గించగలిగామని వివరించారు. కేసీఆర్, హరీశ్ రావుకు గతం లేదు.. భవిష్యత్ లేదు. అందుకే ఉనికి చాటుకోవడానికి ఇప్పుడు హడావిడి పెంచారు అని ఎద్దేవా చేశారు.

# ..అన్నీ దొంగ లెక్కలు

## ఇవిగో అప్పుల వివరాలు

- జూపల్లికి ఆర్బీఐ నివేదిక పంపిన హరీష్‌రావు
- మంత్రిగా మీరో మాట, ముఖ్యమంత్రిగా ఆయనదో మాట
- అసలు లెక్కలు చెప్పకుండా దొంగాటలేంటి
- అబద్ధాలు వల్లెవేసున్న మీరు తక్షణం రాజీనామా చేయాలి
- మంత్రి జూపల్లి లేఖకు బీఆర్ఎస్ నేత హరీష్ కౌంటర్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్ధాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హరీశ్ హాజరై మాట్లాడారు. జూపల్లి రాసిన లేఖకు కౌంటర్ ఇస్తూ, తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశారు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పారు.



### గన్ పార్క్ కి రమ్మంటే..

అవినీతి, అప్పులపై మేం చేసిన ఆరోపణలపై చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులు పారిపోయారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గన్ పార్క్ కు రమ్మంటే వెళ్లేందుకు సిద్ధమైతే పోలీసులతో మమ్మల్ని అడ్డుకున్నారని, తెలంగాణ భవన్ లో కుర్చీ ఏర్పాటు చేస్తే జూపల్లి రాలేదని, ఇప్పుడు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ అంటున్నారని, జూపల్లి తీరు పూటకో సవాల్ రోజుకో అడ్రస్ లా ఉందని ఎద్దేవా చేశారు. మాపై గోల్ కొడుతామన్న కాంగ్రెస్ మంత్రులు వారే సెల్ఫ్ గోల్ చేసుకున్నారని చురకలేశారు. సీనియర్ మంత్రి అంటూనే మీ క్యాబినెట్ ఎంత అప్పు చేసిందో తెల్వదా నీకు జూపల్లి అని హరీశ్ రావు ప్రశ్నించారు.

### మీ లేఖ అందింది.: హరీశ్ రావు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ నుంచి 30నెలల పాలనలో జూన్ వరకు రూ. 1లక్ష 77వేల 58కోట్లు మాత్రమే నని, గత అప్పులకు వడ్డీ, అసలు కలిపి రూ. 2,08,661కోట్లు చెల్లించినట్లుగా మంత్రి జూపల్లి కృష్ణారావు రాసిన లేఖ నాకు అందిందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే రిజర్వ్ బ్యాంకు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సొమ్ము డిసెంబర్ 12నుంచి రూ.1లక్ష 86వేల 67కోట్లుగా స్పష్టమవుతుందని తెలిపారు. నాలుగు నెలల కిందట సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మార్చి 18న రూ. 3లక్షల 47,294కోట్ల అప్పు చేసినట్లుగా చెప్పుకుంటున్నారని, జూపల్లి మాత్రం రూ. 1లక్ష 77వేల 58కోట్లు మాత్రమే చెప్పారని వివరించారు. అబద్ధాలు వల్లే వేస్తున్న మీరు పాలమూరు పౌరుషం ఉంటే..రోషం ఉంటే వెంటనే చెప్పినట్లుగా పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. కాగ్ రిపోర్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు 4.15లక్షల కోట్లు అని అసెంబ్లీలో చెప్పిందని, నేను చెప్పింది, కాగ్ చెప్పింది ఒక్కటేనని, అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. జూపల్లికి నేను అసెంబ్లీలో మాట్లాడిన వీడియో, రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో, ఆర్బీఐ లెక్కలు మీకు వాట్సప్ లో పంపుతున్నా చదువుకో చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నానన్నారు.

# ఎస్ ఐ ఆర్ బూత్ స్థాయిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితాలు పరిశీలించిన దేశ్ పాండే





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 172, 182, 187 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ా×= కార్యక్రమాన్ని పరిశీలించిన దేశ్ పాండే. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించడం జరిగింది. ఓటర్లు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూపర్వైజర్ శ్రీకాంత్, టౌన్ జ్యూ×జ ఇన్‌చార్జ్ శివానంద్ బూత్ లెవల్ అధికారులు దీూాలు సంగీత మహేశ్వరి జయశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్డి, శ్రీకాంత్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టులు ప్రారంభం కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించి, సరదాగా మ్యాచ్ ఆడిన ప్రోవీసీ





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, క్రీడలు, శారీరక దారుఢ్యం (ఫిట్ నెస్), విద్యార్థుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, శుక్రవారం నాడు కొత్తగా అభివృద్ధి చేసిన రెండు పికిల్ బాల్ కోర్టులతో పాటు పలు ఇతర ఇండోర్ వినోద సౌకర్యాలను ప్రారంభించింది.విశ్వవిద్యాలయంలో ఇప్పటికే ఉన్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు విస్తరణగా అభివృద్ధి చేసిన ఈ కొత్త పికిల్ బాల్ కోర్టులను హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎన్. రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, ప్రొఫెసర్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర ప్రముఖులతో కలిసి ఒక స్నేహపూర్వక ప్రారంభ మ్యాచ్ ఆడారు. అద్భుతమైన క్రీడా విజయానికి గుర్తింపుగా, పికిల్ బాల్ కోర్టు రిబ్బను కత్తిరించి, కోర్టులను ప్రారంభించవలసిందిగా జాతీయ స్థాయి పికిల్ బాల్ పోటీలలో బంగారు పతకం గెలుపొందిన ఆర్కిటెక్చర్ విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్లను ప్రోవీసీ ఆహ్వానించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి, వివిధ క్రీడా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోచ్ లతో కలిసి సాంప్రదాయ పూజ నిర్వహించారు.అదే సందర్భంగా, ప్రొఫెసర్ రావు ఎయిర్ హాకీ, టేబుల్ సాకర్ (ఫూస్ బాల్), స్నూకర్/ఎయిర్ బాల్ పూల్, లూడో, వైకుంఠపాళి (స్నేక్ అండ్ లాడర్), ఇతర ఇండోర్ ఆటలతో సహా అనేక కొత్త వినోద సౌకర్యాలను కూడా ప్రారంభించారు. ఇవి విద్యార్థులకు వారి విద్యాభ్యాసానికి మించి వినోదం, విశ్రాంతి కోసం అదనపు అవకాశాలను అందిస్తాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మాట్లాడుతూ, ఈ కొత్త సౌకర్యాలు కేవలం విద్యా నైపుణ్యాన్నే కాకుండా విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంపై గీతం నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,

పరిపాలనా సిబ్బంది, కోచ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రాంగణ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి, సంపూర్ణ అభ్యాస అనుభవాన్ని అందించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర ప్రయత్నాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు ఈ కొత్త క్రీడా, వినోద సౌకర్యాల ఏర్పాటును ఉత్సాహంగా స్వాగతించారు.

# ముత్తంగి సమగ్ర అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** రెండు కోట్ల 37 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన పటాన్చెరు ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం



మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 37 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువలు, బోర్ వెల్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముత్తంగి డివిజన్ ను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం దశలవారీగా నిధులు కేటాయిస్తూ నిర్దేశిత గడువుగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిట్టు, మేరాజ్ ఖాన్, సందీప్, ఆబీద్, రామకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి, భీమారం మండలాల్లో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాలు

- -ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తృత ప్రచారంపై అవగాహన
- -పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపు
- -వల్లంపల్లిలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం
- -మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు
- -కార్యకర్తలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కార్యాలయం ఉండాలని ఆకాంక్ష





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మేడిపల్లి, భీమారం మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వల్లంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, కార్యకర్తల సమన్వయం, రానున్న పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాల్సిన అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందన్న, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకలకు ప్రభుత్వ ఆర్థిక సాయం



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల మహోత్సవాల నిర్వహణకు అర్హత కలిగిన అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ఆలయ కమిటీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు. ఆర్థిక సాయం పొందేందుకు అర్హత కలిగిన అన్ని అమ్మవారి ఆలయ కమిటీలు 2026 జూలై 5వ తేదీలోగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాలను పూర్తిగా జతచేయాలని తెలిపారు. దరఖాస్తుకు కమిటీ లెటర్‌హెడ్‌పై వినతిపత్రం, కమిటీ బ్యాంకు ఖాతా వివరాలు (పాస్‌బుక్ లేదా బ్యాంకు ఖాతా ప్రతులు), కమిటీ సభ్యుల ఆధార్ కార్డు ప్రతులు, ఆలయానికి సంబంధించిన మూడు ఫొటోలు తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పత్రంపై కమిటీ అధికారిక ముద్ర (స్టాంపు)తో పాటు కమిటీ ప్రతినిధుల సంతకాలు ఉండాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని అర్హత కలిగిన ప్రతి ఆలయ కమిటీ సద్వినియోగం చేసుకుని, బోనాల మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించాలని కొలన్ హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,ఎస్పీ






**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా పునరుద్ధరించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ లు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన సేవలు,శాంతిభద్రతలు అందించడానికి,పిర్యాదు దారుల సౌకర్యార్థం నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఖాళీగా ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని గుర్తించి,దానికి ప్రత్యేకంగా మరమ్మతులు చేయించి,అన్ని రకాల మౌలిక వసతులు, హంగులతో పోలీస్ స్టేషన్‌కు అనుకూలంగా తీర్చిదిద్దినట్లు ఆయన వివరించారు.గత పాలకులు ప్రభుత్వ భవనాల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారని,ఏ ఒక్క భవనాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ వెంకట్ రెడ్డి,ఎస్సై లు రవిగౌడ్, మహేష్,మండల ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢీకొట్టి పరారైన గుర్తు తెలియని వాహనం.. భద్రతా సిబ్బంది దుర్మరణం

-జాతీయ రహదారి--44పై రాజరాజేశ్వరి ఆలయం వద్ద విషాదం
-విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా ప్రమాదం
-భార్య ఫిర్యాదుతో కేసు నమోదు.. వాహనం కోసం గాలింపు
-సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో దర్యాప్తు వేగవంతం



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న భద్రతా సిబ్బందిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా పరారవడంతో ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి--44పై రాజరాజేశ్వరి ఆలయం సమీపంలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొంపల్లి నివాసి దోమకొండ చిన్న సాయిలు (37) దేవరాయంజాల్‌లోని రిలయన్స్ గిడ్డంగిలో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో రాజరాజేశ్వరి ఆలయం సమీపంలో ఎడమవైపు మలుపు తిరుగుతుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం అతని ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు చిన్న సాయిలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య దోమకొండ అనూరాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 934/2026గా భారతీయ న్యాయ సంహిత 106(1)వ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనం, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు సంఘటన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతర సాంకేతిక ఆధారాలను సైతం సేకరిస్తూ దర్యాప్తును ముమ్మరం చేస్తున్నామన్నారు. ప్రమాదానికి సంబంధించి ఏవైనా వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నీలి ప్లాస్టిక్ కవర్ల వినియోగం మానాలని వ్యాపారులకు విజ్ఞప్తి

-అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కమిటీ పిలుపు
- మోతీనగర్ పూల మార్కెట్‌లో అవగాహన కార్యక్రమం
- జూట్, క్లాత్ బ్యాగుల వినియోగమే పర్యావరణానికి మేలు
- ప్లాస్టిక్ వల్ల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పు
- వినియోగదారులకు ఉచితంగా జూట్ బ్యాగుల పంపిణీ
- ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమని పిలుపు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోతీనగర్‌లోని సికింద్రాబాద్ టెంపుల్ చౌరస్తా పూల మార్కెట్‌లో పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల వ్యాపారులు, ముఖ్యంగా మహిళా వ్యాపారులను ఉద్దేశించి నీలి ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. పర్యావరణానికి హాని కలిగించే నాసిరకం ప్లాస్టిక్ కవర్ల వినియోగం ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటూ, వాటి స్థానంలో జూట్, క్లాత్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. ప్రతి కుటుంబం ఇంటి నుంచే క్లాత్ లేదా జూట్ బ్యాగులను తీసుకువచ్చి వినియోగించడం అలవాటు చేసుకుంటే ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా మార్కెట్‌కు వచ్చిన వినియోగదారులకు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయంగా ఉచితంగా జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, హేమావతి నగర్ మాజీ అధ్యక్షుడు లయన్ రవి గౌడ్, మైత్రి వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, స్థానిక పూల వ్యాపారులు, మహిళలు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో సమర్థ పోలీసింగ్

- పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి.
- డయల్-100 ఫిర్యాదులకు తక్షణ స్పందన ఉండాలి.
- వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసు అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేసుల దర్యాప్తు, ఆన్‌లైన్ కేసు నమోదు, ఈ-సాక్ష్య పోర్టల్ వినియోగం, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, డయల్-100 ఫిర్యాదులపై స్పందన, కోర్టు కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.కేసుల దర్యాప్తులో ప్రతి పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పెండింగ్ కేసులు లేకుండా వేగంగా పూర్తి చేయాలని డీజీపీ ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా పోలీసు సేవలు అందించడంతో పాటు డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లాలో ఇప్పటివరకు 14 కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శివంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు విధించిన కేసును డీజీపీ ప్రత్యేకంగా సమీక్షించారు. హత్య జరిగిన వెంటనే శాస్త్రీయంగా సాక్ష్యాధారాలు సేకరించడం, సాక్షుల వాంగ్మూలాలను పకడ్బందీగా నమోదు చేయడం, కోర్టులో సమర్థంగా ప్రవేశపెట్టడం వల్లే నిందితుడికి జీవితఖైదు శిక్ష పడిందని అధికారులు వివరించారు. కేసును సమర్థంగా దర్యాప్తు చేసిన అప్పటి సీఐ శ్రీధర్, ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకటరాజా గౌడ్‌లను డీజీపీ అభినందించారు.

# గణేష్‌నగర్‌లో వైభవంగా పోచమ్మతల్లి నాగదేవత ప్రతిష్ఠా మహోత్సవం








**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** 131వ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి గ్రామదేవత సమేత నాగదేవత ఆలయంలో పోచమ్మతల్లి--నాగదేవత ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్త, ఆగమోక్త విధానంలో అమ్మవారి యంత్ర ప్రతిష్ఠ, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతుల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు గ్రామంలో సుఖశాంతులు, సుభిక్షం నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో మాజీ వార్డ్ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు యాదగిరి, సీనియర్ నాయకులు వనం శ్రీనివాస్, చంద్రశేఖర్, మాధవరెడ్డి, నర్సింహా, రాంచందర్, బొంబాయి శ్రీనివాస్, ఆంజనేయులు, రమణారెడ్డి, కొత్త నరసింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి, నాగ దేవత తల్లి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ..





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** శుక్రవారం 131- కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి, నాగ దేవత తల్లి ప్రతిష్టాపన మహోత్సవానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, మహిమాన్విత పోచమ్మ తల్లి దయ ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఔ. బాలకృష్ణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు కే.నర్సింహారెడ్డి, శివానంద్, శేఖర్ గుప్తా, కోశాధికారి బి.శ్రీనివాస్ రాజు, మురళి, శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి (బాపు), వనం శ్రీనివాస్, సంపత్ మాధవ రెడ్డి, బొంబాయి శ్రీను, ఎండి. నసీరుద్దీన్, వెంకటేష్, రమణా రెడ్డి, ఆంజనేయులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

